20 JUL 2020

## 'హలో జిప్‌మెర్' యాప్ తయారుచేసిన యానాం విద్యార్థులు



డి.కృష్ణకుమార్



పి.దుర్గాప్రసాద్

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరిలోని ప్రతిష్ఠాత్మక వైద్య విజ్ఞాన సంస్థ జవహర్‌లాల్ నెహ్రూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్టుగ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ రీసెర్చ్‌లో చికిత్స నిమిత్తం చేరాలంటే ప్రహసనంగా మారింది. ఈ వైద్యశాలలో అపాయింట్‌మెంట్ కోసం దూరప్రాంతాల నుంచి వచ్చే వారు తెల్లవారుజాము నుంచే వేచి ఉండాల్సిన పరిస్థితి. కరోనా నేపథ్యంలో రోగులు గంటల తరబడి వేచి ఉండడంతో విస్తృతి ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు యానాం విద్యార్థులు 'హలో జిప్‌మెర్' పేరిట యాప్ రూపొందించి అందరి మన్ననలు పొందుతున్నారు. ఆన్‌లైన్‌లో జిప్‌మెర్ వెబ్‌సైట్‌లోకి ప్రవేశించి కావాల్సిన వైద్యుల అపాయింట్‌మెంట్‌ను సులువుగా పొందేందుకు ఇది సహకరిస్తుంది. పుదుచ్చేరి ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్స్ మూడో సంవత్సరం చదువుతున్న దవులూరి కృష్ణకుమార్, ఎంసీఏ విద్యార్థి పల్ల దుర్గాప్రసాద్(కనకాలపేట), పుదుచ్చేరి విద్యార్థిని శ్వేత కలిసి ఈ యాప్‌ను తయారుచేశారు. ఈ యాప్‌ను ఆరోగ్యశాఖ కార్యదర్శి ఎ.అన్బరుసు, జిప్‌మెర్ డైరెక్టర్‌తో కలిసి రోగులకు అందుబాటులోకి తెచ్చారు. యాప్ తయారీకి ప్రొఫెసర్ కె.సెల్వరాజ్ సహకరించారని దవులూరి కృష్ణకుమార్ తెలిపారు. ఇంతటి చక్కటి ఆలోచన చేసిన విద్యార్థులను పలువురు అభినందిస్తున్నారు.

### నేటినుంచి సెన్‌టాక్ దరఖాస్తుల నమోదు ప్రారంభం

యానాం: పుదుచ్చేరి వ్యాప్తంగా ఉన్న ఇంజినీరింగ్ తదితర వృత్తి విద్యాకోర్సుల్లో ప్రవేశానికి సెంట్రలైజ్డ్ అడ్మిషన్ కమిటీ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తుల నమోదు ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభమవుతుందని విద్యాశాఖమంత్రి ఆర్.కమలకణ్ణన్ తెలిపారు. కరోనా నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లోని ఐసీటీ ల్యాబ్‌ల నుంచి సెన్‌టాక్‌కు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

### నేడు పుదుచ్చేరి అసెంబ్లీ వార్షిక బడ్జెట్ సమావేశం

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరి అసెంబ్లీ వార్షిక బడ్జెట్ సమావేశాలు సోమవారం ఉదయం 9.30కి ప్రారంభం కానున్నాయి. 2020-21 ఆర్థిక సంవత్సరానికి గాను సుమారు రూ.తొమ్మిది వేల కోట్ల అంచనా వ్యయంతో సీఎం నారాయణసామి బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడీ ప్రసంగంతో ఈ సమావేశం మొదలవుతుంది.

ENADU

యానాం: యానాంలో కర్ఫ్యూ కఠినంగా అమలైంది. ప్రధాన కూడళ్లు, రహదారులు నిర్మానుష్యంగా కనిపించాయి. బయట ఊళ్ల నుంచి వచ్చేవారిని బోర్డరు చెక్‌పోస్టుల్లోనే పోలీసులు నిలిపి వెనక్కి పంపారు.

ANDHRA JYOTHI

20 JUL 2020

యానాం: పుదుచ్చేరి రాష్ట్రవ్యాప్తంగా 817 పాజిటివ్ కేసులు యాక్టివ్‌లో ఉన్నాయని ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు అన్నారు. గడిచిన 24గంటల్లో పుదుచ్చేరి, కారైకాల్, మహె, యానాంల్లో 109 కేసులు నమోదయ్యాయన్నారు. యానాంలో 40 యాక్టివ్ కేసులు ఉన్నాయన్నారు. కేసులు మరింత పెరిగితే మెట్టకుర్రు పాఠశాలలో తాత్కాలికంగా 36 పడకలు ఏర్పాటు చేస్తామన్నారు. యానాం అగ్నికుల క్షత్రియ కల్యాణ మండపంలో 40 పడకలు ఏర్పాటు చేశామన్నారు.

SAKSHI

20 JUL 2020

### యానాంలో..

యానాం: ఆదివారం ఉదయం నుంచి యానాంలో నిర్వహించిన సంపూర్ణలాక్‌డౌన్ విజయవంతమైంది. ఇప్పటికే 64 పాజిటివ్ కేసులు నమోదు కావడం ఆవిధంగా ప్రతి రోజూ పెరుగుతుండడంతో కోవిడ్ ప్రత్యేకఅధికారి ఆకెళ్ల రవి ప్రకాష్, ఆర్ఏఓ శివరాజ్‌మీనా పుదుచ్చేరి ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి ఆదివారం సంపూర్ణలాక్‌డౌన్ అమలు చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా లాక్‌డౌన్ చేయడంతో నిత్యం రద్దీగా ఉండే పాతబస్టాండ్ సెంటర్, పిల్లారాయవీధి, విష్ణాలయం వీధి, సుంకరపాలెం వైపు రహదారి తదితర ప్రాంతాల్లో ఎక్కడా జనసంచారం లేక నిర్మానుష్యంగా మారాయి. వాహనాలను సైతం ఎక్కడికక్కడ పోలీసులు నిలుపుదల చేశారు. ముఖ్యంగా యానాం-నీలపల్లి సరిహద్దువద్ద చెక్‌పోస్టు, నల్లచెరువు వద్ద పెట్టిన చెక్‌పోస్టుల్లో

SAKSHI 20 JUL 2020



జనసంచారం లేని యానాంలోని చిన్నాసెంటర్



నిర్మానుష్యంగా యానాం పాతబస్టాండ్ సెంటర్



యానాం- నీలపల్లి సరిహద్దు చెక్‌పోస్టు వద్ద పోలీసు బందోబస్తు

వెలుగు
20 JUL 2020
VELUGU

# విజయవంతంగా జనతా కర్ఫ్యూ









యానాం, జూలై 19(వెలుగు విలేకరి): యానాం నియోజక వర్గంలో ఆదివారం 24 గంటల జనతా కర్ఫ్యూ విజయవంతం అయింది. షాపులు తెరవకుండా, రోడ్లపైకి ఎవరూ రాకుండా అధికారుల ఆదేశాల మేరకు పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి చర్యలు చేపట్టారు. ఎప్పటికప్పుడు ఎస్పీ భక్తవత్సలం ఆదేశాల మేరకు సీఐ శివ గణేష్ ఆధ్వర్యంలో చెక్ పోస్టులు, ప్రధాన కూడలిలో పోలీసులు మైక్ ద్వారా వైరస్ నివారణ, జాగ్రత్తలు ప్రచారం చేస్తూ విధులు నిర్వహించారు. పరిపాలన అధికారి శివరాజ్ మీనా, ఇతర రెవిన్యూ సిబ్బంది జనతా కర్ఫ్యూ జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పూర్తి జనతా కర్ఫ్యూ ప్రజలెవరూ బయటకు రాకుండా విజయవంతం అయిం మెడికల్ షాపులు మిల్క్ షాపులకుఉదయం 6 నుండి 8 సాయంత్రం 6 నుంచి 8 వరకు సమయం ఇచ్చారు . అదేవిధంగా కంటైన్మెంట్‌జోన్లలలో అధికార యంత్రాంగం బారిగేడ్లతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి ఆ ప్రాంత ప్రజలు ఎవరు బయటికి రాకుండా చర్యలు చేపట్టారు.